


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కస్తూరి రంగన్

# వాతావరణ మార్పులపై లోతైన పరిశోధనలు జరగాలి

- ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరి రంగన్

దుండిగల్ (హైదరాబాద్): వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులపై శాస్త్రవేత్తలు మరిన్ని లోతైన పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉందని ఇస్రో మాజీ చైర్మన్ కస్తూరి రంగన్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ శివారు కుత్బుల్లాపూర్ మండలం ప్రగతినగర్ సమీపంలోని భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం (ఇన్‌కాయిస్)లో 'వాతావరణ మార్పులు-హిందూ మహా సముద్రం-వర్షాభావ పరిస్థితులు' అనే అంశంపై రెండు రోజులపాటు జరుగనున్న ఆరో జాతీయస్థాయి సదస్సు సోమవారం ప్రారంభమైంది. కస్తూరి రంగన్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు హిందూ మహా సముద్రంలో చోటు చేసుకుంటున్న మార్పులకు కారణమవుతున్నాయన్నారు. ఈ ప్రభావం భారతదేశంపై అధికంగా ఉంటున్నదని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ డాక్టర్ షెనాయ్ తదితరులు పాల్గొన్నారు. అంతకముందు కస్తూరి రంగన్‌కు ఇన్‌కాయిస్ సిబ్బంది సాదరస్వాగతం పలికారు.